www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 1 జూలై 2023



రైతు భరోసా కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-కందుకూరు: మండలంలోని ఒగూరు గ్రామానికి జిల్లా స్పెషలాఫీసర్, వ్యవసాయ శాఖ స్పెషల్ కమిషనర్ సిహెచ్ హరి కిరణ్ గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. అర్‌బికెలో అన్ని రిజిస్టర్, కియోస్క్ మిషన్ ఫంక్షన్, రైతులకు ఖరీఫ్, రబీ 2022లోపంట నమోదు చేసిన తర్వాత ఇవ్వాల్సిన రసీదు గురించి తెలుసుకొని, ఇవ్వని వారికి వెంటనే ఇవ్వమని తెలియజేశారు. బహుళ ప్రయోజన విస్తరణ అధికారులు వారి సర్వీస్ కాంట్రాక్ట్‌ను శాశ్వతం చేయాలని, శాలరీ స్కేలు పంచాలని వినతి పత్రం సమర్పించారు. పై కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, జిల్లా వ్యవసా యాధికారి జి. సుధాకర్ రాజు, మండల అభివధి అధికారి పి.విజయ్ శంకర్, కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు డాక్టర్ పి. అనసూయ, మండల వ్యవసాయాధికారి వి.రాము, మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న హరి కిరణ్

టిడిపి నేతలకు ఓదార్పు యాత్ర..!

◆నెల్లూరు నుంచి పి.నారాయణ పోటీ
◆ నాలుగేళ్లు పనిచేసిన నేతలకు పార్టీ పదవులు
◆నేతల మౌన రోధన

రాజకీయాల్లో ఎప్పుడు ఏమైనా జరిగిపోతుంది. 2019 ఎన్నికల ఫలితాల అనంతరం కనుమరుగైన నేతలు, వైసిపితో విబేధించిన నేతలు, టిడిపి నుంచి ఎంఎల్ఎ టికెట్ ఆశిస్తున్న నేతలు ఇప్పుడు టిడిపిలోకి క్యూ కడుతున్నారు. నాలుగేళ్లు పార్టీ కోసం పోరాటాలు చేసి, కేసులు పెట్టించు కొని, తామే అభ్యర్థులని కలలు కన్న టిడిపి నేతలు మౌనంగా రోధిస్తున్నారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావడమే తమ ధ్యేయమని చెబుతున్నా లోలోపల ఆవేదన వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల నుంచి కను మరుగైన పి.నారాయణను టిడిపి నెల్లూరు సిటీ నుంచి బరిలో దింపింది. టిడిపి నేతలను ఓదార్చే పనిలో ఆపార్టీ పెద్దలు న్నారు..

అబ్దుల్ అజీజ్‌ను కలిసిన రూరల్ ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి



కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డిని కలిసిన మాజీ మంత్రి నారాయణ

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాజకీయాల్లో గెలుపు ఓటములు, అధి కారమే పరమావధిగా మారుతోంది. ఒకప్పుడు ప్రజా సేవకు ప్రాధాన్యత ఇచ్చే స్థాయి నుంచి అధికారమే అవధిగా తయారైంది. 2019 ఎన్నికల్లో ఘోరంగా ఓటమి పాలైన టిడిపి ఇప్పుడు పుంజుకుంటున్నట్లు కనిపిస్తోంది. అప్పటి ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో రెండు పార్లమెంట్, 10 అసెంబ్లీ, జెడ్‌పి ఛైర్మన్, మేయర్, ఛైర్మన్లు, ఎంపిపి, జెడ్‌పిటిసి,సర్పంచులు దాదాపు 90 శాతం వైసిపి ఖాతాల్లోకి వెళ్లాయి. అప్పటి రాజకీయ పరిస్థితుల్లో జిల్లాలో బడా రాజకీయ నేతలు ఆపార్టీ వైపు వెళ్లారు. ప్రజలు కూడా జగన్‌మోహన్‌రెడ్డి ఏదో చేస్తారని గుమ్మనంగా వైసిపికి ఓట్లు వేశారు. నిన్న, మొన్నటి వరకు అటు, ఇటుగా ఉన్న నేతలు ఇప్పుడు టిడిపి వైపు క్యూ కడుతున్నారు. 2019 ఎన్నికల తరువాత కొందరి నేతలకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించారు. ఇప్పటి నుంచి పనిచేస్తే 2024 ఎన్నికల్లో తామే అభ్యర్థులుగా ఉంటామని భావనతో ఆపార్టీలో పనిచేస్తూ వచ్చారు. ఆత్మకూరు నియోజకర్గంలో మాజీ ఎంఎల్ఎ కొమ్మి లక్ష్మయ్య నాయుడు, బొల్లినేని కృష్ణయ్య, గూటూరు కన్నబాబు టిడిపిలో ఉంటూ పనిచేస్తున్నారు. తాజాగా వైసిపి నుంచి వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి టిడిపిలో చేరారు. ఆపార్టీ అధినేత ఆత్మకూరుకు ఆనం రామనా రాయణరెడ్డి పేరు ఖరారుచేసినట్లు తెలుస్తోంది. అక్కడ నేతలు అధినేత మాటకు కట్టుబడి ఉండిపోయారు. కన్నబాబు అమెరికా వెళ్లారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి అబ్దుల్ అజీజ్ అభ్యర్థిగా ఉంటారని అందరూ భావించారు. నాలుగేళ్ల నుంచి ఆయన వివిధ రకాల ఆందోళనలు చేశారు. మారిన పరిస్థితుల నేపథ్యంలో ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి టిడిపిలోకి వచ్చారు. అభ్యర్థిగా ఆయన పేరు ఖరారు చేసినట్లు తెలిసింది. అధినేత ఆదేశాలతో ఆయన మౌనంగా ఉండిపోయారు. పార్లమెంట్ అధ్యక్షులుగా ఉంటారని ఓదార్చారు. పార్టీ బాధ్యతలు ఆయన చూస్తారని భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు ఉన్న నేతలు, కార్యకర్తలు ఇప్పుడు అయోమయంలో పడ్డారు. టిడిపి నేతలతోపాటు కోటంరెడ్డి సోదరులు ఇద్దరు ఇంటికి వెళ్లి మరీ సముదాయించినట్లు తెలిసింది. కలిసి పనిచేద్దామని ఓదార్పు అందించినట్లు చెబుతున్నారు. ఇదే సమయంలో మాజీ మంత్రి పి.నారాయణ అజీజ్‌ను కలిసి ధైర్యం చెప్పారు. పార్టీ అదికారంలోకి వస్తే నామినేటెడ్ పదవి ఇస్తామని చెప్పినట్లు తెలుస్తోంది. నాలుగేళ్లుగా పనిచేస్తే ఇలా చేశారనే ఆయన అనుచరులు గుసగుస లాడుకుంటున్నారు. నెల్లూరు సిటి నుంచి కోటంరెడ్డి శ్రీనివా సులురెడ్డి బాధ్యతలు నిర్వహించారు. జిల్లా కేంద్రంలో అనేక కార్యక్రమాలు చేపట్టారు. బాలకృష్ణ హామీతో తనకు నెల్లూరు టికెట్ ఇస్తారని ఆశపడ్డారు. ఎన్నికల తరువాత కనిపించకుండా పోయినా నారాయణ వస్తారా ? రారా? అనే అనుమానాలు ఉండేవి. తాజాగా నెల్లూరు నగరం నుంచి ఆయనే ఉంటారనే అభ్యర్థిగా ఉంటారని ఆపార్టీ గురువారం అధిష్టానం నిర్ణయం తీసుకుంది.

శుక్రవారం నారాయణ హరనాథపురంలోకి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నివాసా నికి వెళ్లి సముదాయించారు. ఓదార్పు మాటలు చెప్పినట్లు తెలిసింది. కావలి నియోజకవర్గం నుంచి సుబ్బానాయుడు ఇన్‌ఛార్జ్‌గా పనిచేస్తున్నారు. ఇప్పుడు అక్కడ నుంచి పలువురు నేతలు టికెట్ కోసం పోటీపడుతున్నారు. అధిష్టానం చివరి నిమిషంలో ఎవరి పేరు ప్రకటిస్తుందో చూడాలి. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలనే నినాదంతో ఆపార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుంది. దీనిని ప్రశ్నించే, సూచనలు ఇచ్చే అవకాశాలు కూడా ఎక్కడా ఇవ్వడం లేదు. టిడిపిలో ఇంకా ఎంతమంది త్యాగాలు చేయాలో చూడాలి.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అంగన్‌వాడీలు

10,11 తేదీల్లో అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-నెల్లూరు

10, 11వ తేదీలలో అంగన్‌వాడీలు తలపెట్టిన 36 గంటల పాటు కలెక్టరేట్ ఎదుట నిర్వహించ తలపెట్టిన ధర్నాను అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ డిమాండ్ చేసింది. శుక్రవారం స్థానిక బాలాజీనగర్ ప్రాంతంలోని డాక్టర్ రామచంద్రారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలను పర్మినెంట్ చేయాలని, ఐసిడిఎస్‌కు బడ్జెట్‌ను పెంచాలని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు నగర కార్యదర్శి నాగేశ్వర రావు మాట్లాడుతూ అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి చేసిన హామీ నీటిపై బుడగలా మిగిలిపోయిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రూ. 13,500 ఇస్తుంటే మన రాష్ట్రంలో మాత్రం 11,500 మాత్రమే అందజేస్తున్నారన్నారు. 2020వ సంవత్సరం నుంచి జిల్లా వ్యాప్తంగా రావాల్సిన పెండింగ్ జీతాలను వెంటనే అందజేయాలన్నారు. ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అందజేసి, అంగన్వాడీ వర్కర్లు సీనియార్టీ ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలు తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కారం చేయాలని కోరుతూ జులై 10,11 తేదీలలో 36 గంటలు పాటు కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే ఆందోళనలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు పి.కామాక్షమ్మ బి. రజిని నాయకులు కల్పన,హేమ, మల్లెమ్మ, భాగ్యమ్మ లక్ష్మి, రమాదేవి, మాధవి, కళ్యాణి, మైధిలి, సుప్రజా తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులపై పెల్లుబికిన ఆగ్రహం

కరెంట్ ఆఫీస్ ఎదుట వామపక్షాల ధర్నా

ధర్నా చేస్తున్న వామపక్ష నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర ప్రభుత్వ షరతులకు లోబడి రాష్ట్ర ప్రభుత్వం రకరకాల పేర్లతో విద్యుత్ ఛార్జీలను పెంచి వసూళ్లు చేయడం దారుణమని తక్షణమే పెంచిన ఛార్జీలను తగ్గించివేయాలని వామపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి. శుక్రవారం నగరంలోని విద్యుత్ భవనం వద్ద పెంచిన కరెంట్ ఛార్జీలు తగ్గించాలని వామపక్ష పార్టీల మహా ధర్నా కార్యక్రమం చేపట్టాయి. రాష్ట్ర ప్రభుత్వం రకరకాల పేర్లతో విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్రభారాన్ని మోపడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష పార్టీలు జిల్లా విద్యుత్ కార్యాలయాల వద్ద ధర్నాలకు పిలిపిచ్చాయని, అందులో భాగంగా సిపిఎం ,సిపిఐ, సిపిఐ(ఎంఎల్) ,సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ వామపక్ష పార్టీలు నగరంలోని విద్యుత్ భవనం వద్ద మహా ధర్నా నిర్వహిస్తున్నాయి. ఈ ధర్నానుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శిమూలం రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం విధించిన షరతులు లోబడి 2014 నుంచి 2019 వరకు వాడుకున్న కరెంటుకు ట్రూ ఆఫ్ ఛార్జర్ పేరుతో 36 నెలల పాటు వినియోగదారుల నుంచి రూ.2,900 కోట్ల వసూళ్లు చేశారన్నారు. 2021 -22సంవత్సరంలో విద్యుత్ సంస్థ నష్టాల్లో ఉందని, దానిని అధిగమించాలంటూ వినియోగదారుల నుంచి దాదాపుగా రూ.3083 కోట్ల వసూలు చేయాలన్న కుట్రపూరితంగా వ్యవహరించిందన్నారు. అంతా కలుపుకొని రూ.5983కోట్లు ప్రజల వద్ద నుంచి వసూలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం దుర్మార్గమన్నారు. ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలని పిలుపు నిచ్చారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామ అంకయ్య మాట్లాడుతూ ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచార సమయంలో రానున్నది వైసిపి ప్రభుత్వమని అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజలపై విద్యుత్తు భారాలు తగ్గిస్తామని ఆర్భాటంగా హామీలు చేశారన్నారు.. సిపిఐ (ఎంఎల్) జిల్లానాయకులు లక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచడం, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలు, బస్సు ఛార్జీలు పెంచి ప్రజలపై తీవ్రభారాలు మోపిందన్నారు. ఈ ధర్నాకు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ధర్నా అనంతరం విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు (టెక్నికల్) ఎస్ .బాలచంద్రకు వినతిపత్రం అందజేసి ప్రజలపై రకరకాల పేర్లతో విద్యుత్ ఛార్జీలు వసూలు చేయడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ మహ ధర్నా కార్యక్రమంలో సిపిఎం నగర ,రూరల్ కార్యదర్శిలు కత్తి శ్రీనివాసులు, బత్తల కష్ణయ్య, సిపిఐ సీనియర్ నాయకులు రామరాజు, అరి గెల నాగేంద్ర సాయి, ఆంజనేయులు, సిరాజ్, షాన్‌వాజ్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జి. నాగేశ్వరావు, ఎస్.డి అబ్దుల్లా అజీజ్, రూరల్ ,నగర నాయకులు కిన్నెర కుమార్, కొండా ప్రసాద్, ఆర్. శ్రీనివాసులు, పి. సూర్యనారాయణ, డి .సంపత్ కుమార్ , నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నాయకులు ఈ మహా ధర్నాలో పాల్గొన్నారు.

'జగనన్న సురక్ష' పై అవగాహన

ప్రజాశక్తి-ఉలవపాడు: మండలంలోని మన్నేటికోట, అత్మకూరు గ్రామ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష అవగాహన సదస్సు శక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ వెలిచెర్ల ధన కోటి మాటలాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమంలో వాలంటీర్లు , గహసారథులు, ప్రతి ఇంటికీ వెళ్లి ముఖ్యమంత్రి అర్హులైన ప్రజలందరికీ అందించే సంక్షేమ పథకాల గురించి వివరించి సాంకేతిక లోపాల వల్ల కొన్ని కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందని వారిని గుర్తించి వాళ్ల సమస్యను పరిష్కరించే విధంగా పనిచేయాలి. జగనన్న సురక్షలో భాగంగా 11 ఉచిత సేవలు ప్రజలందరూ వినియోగించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు , ఎంఎల్ఓ గోపీ , సచివాలయ కన్వీనర్లు నూకసాని చంద్రశేఖర్ , అమ్మనబ్రోలు వెంకటేశ్వర్లు, రావినూతల రత్నం , వెంకట్రామిరెడ్డి సచివాలయ మహిళా కన్వీనర్ నిరుపమ, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గహసారథులు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ ఉద్యోగ విరమణ

ప్రజాశక్తి-నెల్లూరు:ఏసి సుబ్బారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. మురళి కష్ణ ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో వైద్యకళాశాలలో సన్మాన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు నరమాల సతీష్ కుమార్ మాట్లాడుతూ నేషనల్ మెడికల్ కౌన్సిల్ ద్వారా సుమారు 80 వరకు పీజీ సీట్లు నేషనల్ మెడికల్ కౌన్సిల్ ద్వారా కళాశాలకు మంజూరు చేయడంలో విద్యార్థుల ఉత్తీర్ణతశాతం పెరగడంలో , ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో ఇలా అన్ని రంగాలలో, నిరంతర శ్రమతో మంచి ఫలితాలు ప్రిన్సిపల్ డాక్టర్ పి మురళీకష్ణ చేసిన కృషి మరువలేనిదన్నారు. కార్యక్రమంలో జనరల్ మెడిసిన్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. గంగాధర్, యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కమ్మటి శ్రీనివాసులు ,షేక్ సంధాని బాషా, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాల్లో కమిషనర్ తనిఖీ

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పాలక సంస్థ పరిధిలోని స్థానిక 13/2, 1/2 బాలాజీ నగర్, కల్లీ కాలనీ వార్డు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డు లను పరిశీలించారు. పెండింగు లోని సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని సచివాలయాల కార్యదర్శులకు సూచించారు. అనంతరం చిల్డ్రన్స్ పార్కు సమీపంలో స్పందన ఫిర్యాదును టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఫిర్యాదులను పూర్తి స్థాయిలో విచారణ చేసి సమస్యలు పునరావతం కాకుండా శాశ్వత పరిష్కారాలు అందించాలన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

రాష్ట్రంలో10,778 'భరోసా' కేంద్రాలు

ప్రజాశక్తి-నెల్లూరు:రాష్ట్రంలో 10778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి, వాటి ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ పరికరాలు సకాలంలో అందజేస్తున్నట్లు మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. 2023 ఖరీఫ్ లో ఎరువుల సరఫరాపై అన్ని రాష్ట్రాల వ్యవసాయ శాఖ మంత్రులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, రసాయనాలు, ఎరువుల శాఖ మంత్రి మాన్సుక్ మాండవియా నిర్వహించగా, మన రాష్ట్రం నుండి వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాణి గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గోవర్ధన రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి 2వేలు జనాభాకు ఒక రైతు భరోసా కేంద్రం ఉండేలా చేశారన్నారు. రాష్ట్రంలో 10778 రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన వ్యవసాయపరమైన సేవలు అందిస్తున్నారన్నారని కేంద్రమంత్రికి వివరించారు. రైతుల వ్యవసాయ అవసరాలకు అవసరమైన వివిధ రకాల ఎరువులను సకాలంలో తగినంతగా సరఫరా చేసినందుకు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు.

లోకేష్ ఫ్లాప్ యాత్ర..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిది

నారా లోకేష్ జిల్లాలో చేపడుతోన్న పాదయాత్ర ఫ్లాప్ యాత్రని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. శుక్రవారం వై.ఎస్.ఆర్. జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. చంద్రబాబు జీవితం అబద్దాలమయమన్నారు. జీవితంలో ఆయన ఎప్పుడూ నిజాలు చెప్పలేదన్నారు. ప్రపంచంలో ఏ మంచి జరిగినా అన్ని తన ఖాతాలో వేసుకోవడం అతనికి అలవాటుగా మారిపోయిందని ఎద్దేవా చేశారు. హైదరాబాదులో మైక్రోసాఫ్ట్ పెట్టాను కాబట్టే, సత్య నాదేళ్ల మైక్రో సాఫ్ట్ లో సీఈఓగా ఎదిగారని చంద్రబాబు ప్రగల్బాలు పలుకుతున్నారని విమర్శించారు. .సర్వేపల్లిలో లోకేష్ యాత్రకు జనం రాక పోవడంతో, తెలుగు దేశం నాయకులు కూలీలను పెట్టి, సన్నాహాలు చేస్తున్నారన్నారు.జగనన్న సురక్ష వారోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవసరమైన అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉచితంగా అందజేస్తామన్నారు.

అక్రమ అరెస్టుపై ఖండన

ప్రజాశక్త-కందుకూరు

బక్రీద్ పండుగ రోజున మాచర్ల పట్టణానికి చెందిన సయ్యద్ అన్వర్ అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ ముస్లిం సమాజం పై ప్రభుత్వం కక్ష కట్టిందని బక్రీద్ పర్వదినాన మైనారిటీ నాయకుడిని అక్రమంగా పోలీసులు తీసుకు వెళ్లడంపై తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ మండి పడ్డారు. మాచర్లపట్టణానికి చెందిన టీడీపీ మైనార్టీ నాయకుడు సయ్యద్ అన్వర్ బాషాను బుధవారం రాత్రి పోలీసులమని చెబుతూ మఫ్టీలో వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు తీసుకువెళ్లారని కుటుంబసభ్యులు ఆరోపించిన నేపథ్యంలో రఫీ తీవ్రంగా స్పందిస్తూ రాష్ట్రంలో రోజు రోజుకూ శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయన్నారు. మొన్న జరిగిన మాచర్ల ర్యాలీలో చురుకుగా పాల్గొన్నాడని కారణంతో తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ అయినటువంటి సయ్యద్ అన్వర్‌ను ముస్లిములకు పర్వదినమైన బక్రీద్ రోజున మైనారిటీ నాయకుడిని పోలీసులు కిడ్నాప్ చేయడం దారుణమన్నారు. మైనార్టీలపై ప్రభుత్వం, పోలీసుల వైఖరి మార్చు కోకపోతే అన్నివర్గాల మద్దతుతో తీవ్రంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఆరోగ్యశ్రీ పేరుతో అక్రమ దందా

ప్రజాశక్తి-నెల్లూరు

ఆరోగ్యశ్రీ పథకాన్ని అడ్డుపెట్టుకొని అక్రమ దందాలకు పాల్పడుతున్న వైద్యశాలలపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.శుక్రవారం ఈ మేరకు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ ఒక ప్రకటన పత్రికలకు విడుదల చేసింది.జిల్లాలో కరోనా తర్వాత ప్రజల దగ్గర నుంచి ప్రయివేటు కార్పొరేట్ ఆస్పత్రుల్లో అనేక రకాల వైద్య సేవల పేరుతో ఫీజులు వసూలు చేయడానికి అరికట్టా ల న్నారు. అదేవిధంగా ఆరోగ్యశ్రీ పేరుతో చిన్నపిల్లల ఆస్పత్రి నుంచి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వరకు అనేక రకాలుగా ప్రభుత్వ ధనాన్ని వథా చేస్తున్నటువంటి ఆస్పత్రులపై ప్రభుత్వాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఆరోగ్యశ్రీ అధికా రులు పర్యవేక్షణ లేకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు నిత్యం చోటు చేసుకుం టున్నాయన్నారు. ప్రయివేట్ కార్పొరేట్ హాస్పిటల్ పై ఆరోగ్యశ్రీ అధికారులు జిల్లా వైద్య అధికారులు నిత్యం పర్యవేక్షణలో ఉండా లన్నారు. ఇలాంటి సంఘటనలను పున రావృతం కాకుండా చర్యలు తీసు కోవాలన్నారు.

రోడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలోని 46వ డివిజన్ పణతులవారివీధిలో రూ.55 లక్షలతో సి.సి.రోడ్లు, డ్రెయినేజీల పనులకు నగర శాసనసభ్యులు డాక్టర్ పి.అనిల్ కుమార్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఇప్పటికే పార్కులు, స్కూల్స్, అర్బన్ హెల్త్ సెంటర్లు అన్నీ పనులు దాదాపు పూర్తి చేసుకున్నామని, పెండింగ్‌లోని వాటిని కూడా పూర్తి చేసు కుంటూ ముందుకెళ్తున్నామని తెలిపారు. కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ ఎం.డి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ వేలూరు మహేష్, వైసిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

సన్మానిస్తున్న దృశ్యం

పనిచేసే వారికే గుర్తింపు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం:

ఉపాధ్యాయులు ఎక్కడ పని చేస్తున్నా బాగా పని చేస్తే గుర్తింపు వస్తుందని మండల విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని బడేవారిపాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (స్పెషల్)లో పని చేస్తున్న ఉపాధ్యాయుని పి సుభాషిణి ఉద్యోగోన్నతిపై పిసిపల్లి మండలానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం అభినందన సభ ఏర్పాటుచేశారు. సభకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వలేటి మాలకొండయ్య అధ్యక్షత వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ సమాజంలో ఎప్పటికీ ఉపాధ్యాయుడికి ప్రత్యేక గుర్తింపు ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించడంతో పాటు, వారి తల్లిదండ్రులతోనూ మంచి సంబంధాలు కొనసాగించాలని సూచించారు. ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు.

ఎక్కడ పని చేస్తే అక్కడి ప్రజల మన్ననలు పొందాలని పేర్కొన్నారు. ఈ పాఠశాలలో చదివిన విద్యార్థులు ఎక్కువమంది గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించడం గొప్ప విషయమన్నారు. గతంతో పోల్చుకున్నప్పుడు ప్రస్తుతం విద్యార్థులలో క్రమశిక్షణ లోపిస్తుందని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం వారి ప్రవర్తనను గమనిం చాలన్నారు. అవసరమైతే ఉపాధ్యాయులతోనూ తమ బిడ్డల విషయమై చర్చించాలన్నారు.

అనంతరం సుభాషిణిని సన్మానించారు. కార్యక్రమంలో ఎంపిపి పొనుగోటి మౌనిక, నలదలపూరు హైస్కూలు ప్రధానో పాధ్యాయులు, కాంప్లెక్స్ చైర్మన్ బీరకాయల మాధవరావు, రిటైర్డ్ ఇఇ ఎల్ మాల్యాద్రి, బాలాజీ ట్రస్ట్ నిర్వాహకులు పొనుగోటి ప్రభాకర్, అమ్మ ట్యూషన్ నిర్వాహకులు కోటేశ్వరరావు, తల్లిదండ్రుల కమిటి చైర్మన్ ఎల్ మాధురి, రిటైర్డ్ ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం డిసిహెచ్ మాలకొండయ్య, బలరామకృష్ణమూర్తి, రమణమూర్తి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లోకేష్‌కు ఘన స్వాగతం

కృష్ణపట్నం వద్ద జిల్లాలోకి ఎంట్రీ
సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఘన ఏర్పాట్లు

పుష్ప గుచ్చం అందజేస్తున్న సోమిరెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర శుక్రవారం జిల్లాలోకి ప్రవేశించింది. గూడూరు నియోజకవర్గంలోని వరగల్ శివారులోని క్యాంప్ నుంచి 142వ రోజు యువగళం పాదయాత్ర ప్రారంభించారు. వరగలిలో ఒంటరి మహిళలు, వికలాంగులు, యువకులతో ముఖా ముఖి నిర్వహించారు. తమ్మి పట్నం గ్రామంలో దళితులతో సమావేశమయ్యారు. గుమ్మళ్లదిబ్బ, తదితర ప్రాంతాల్లో పాదయాత్ర పూర్తి చేసుకొని కృష్ణపట్నం సమీపంలో నెల్లూరు జిల్లాలోకి ఎంట్రీ అయ్యారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆయన కుమారుడు సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, లోకేష్‌కు ఘన స్వాగతం పలికారు. సర్వేపల్లి నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలొచ్చిన జనం లోకేష్ పాదయాత్రకు నీరాజనం పలికారు. బాణా సంచ కాల్చారు. అక్కడి నుంచి కృష్ణ పట్నం నుంచి గోపాలపురం క్యాంపు వరకు పాదయాత్ర సాగింది. దారి పొడవున మహిళలు, యువకులు, వృద్దులను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ముందుకు సాగారు. మహిళలు హారతులిచ్చారు. యువత గజమాల వేశారు. గొర్రెపిల్లను, కండువా బహూకరించారు. లోకేష్‌కు స్వాగతం పలికిన వారిలో మాజీ ఎంపి పనబాక లక్ష్మి, పనబాక కృష్ణయ్య, పెళ్లకూరు శ్రీనివాసులరెడ్డి, డాక్టర్ శివ ప్రసాద్‌రెడ్డి, గంగా ప్రసాద్, లోకేష్ పాదయాత్రలో ముందుకు సాగారు.

నేడు బహిరంగ సభ

లోకేష్ పాదయాత్ర సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ముత్తుకూరులో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున జనం తరలి రానున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు గోపాలపురం క్యాంపు నుంచి బయల్దేరి స్థానికులతో మత్స్యకారులతో సమావేశం నిర్వహిస్తారు. 4.30గంటలకు ముత్తుకూరు జంక్షన్‌లో బహిరంగ సభలో లోకేష్ ప్రసంగిస్తారు. కుమ్మరమిట్ట, మల్లూరు, కప్పలదొరువు, తాళ్లపూడి, బ్రహ్మదేవి, పిడతాపోలూరుమీదుగా కాకుపల్లి విడిది కేంద్రానికి చేరుకుంటారు.

ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-నెల్లూరు:ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా, రవాణా శాఖ నుంచి అనుమతులు తీసుకోకుండా (ఫిట్నెస్ సర్టిఫికెట్) కొన్ని ప్రయివేట్ కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన యాజమాన్యాలు వాహనాలను నడుపుతున్నాయని, రవాణా శాఖ అధికారులు తనిఖీలు చేపట్టి అటువంటి వాటిని తక్షణమే సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. శుక్రవారం నగరంలోని రవాణా శాఖ కార్యాలయంలో డిటిసి చంద్ర, ఆర్‌టిఒ మురళీమోహన్‌లకు వినతి పత్రం అందజేసి జిల్లాలో పలు ప్రయివేటు స్కూలు కళాశాల నడుపుతున్న బస్సులు పరిస్థితిని గురించి తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రయివేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో స్కూల్ బస్సుల్లో 30 మంది విద్యార్థులు ఎక్కించుకోవాల్సి ఉండగా రవాణా శాఖ నిబంధనలకు విరుద్ధంగా 50 మంది ని ఎక్కిస్తున్నా రన్నారు. నాసిరకమైన బస్సులను, ఫిట్నెస్ లేని వాహనాలను వెంటనే సీజ్ చేయాలన్నారు. ఇప్పటికీ స్కూళ్లు, కాలేజీలు ప్రారంభమై 20 రోజులు గడుస్తున్నా బస్సులకు సంబంధించి పూర్తి పత్రాలను ఆర్‌టిఒ అందజేయని వాహనాలను సీజ్ చేయాలన్నారు.కొన్ని కళాశాలలో డ్రైవింగ్ లైసెన్స్ లేని వాళ్లతో కాలేజీ బస్సులు నడపడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నా మన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బస్సు ఫీజులు మాత్రం పది కిలోమీటర్లు దూరం లోపల ఉన్న విద్యార్థుల నుంచి రూ.9 వేల నుంచి రూ.14 వేల వరకు, 15 కి.మీ పైబడి దూరం ఉన్న విద్యార్థుల నుంచి రూ.16 వేలకు పైగా నగదు వసూలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎం శ్రీహర్ష, సిటీ కార్యదర్శి వి. నరేంద్ర, సిసింద్రీలు పాల్గొన్నారు.

మీటర్ రీడర్స్ ధర్నా

ప్రజాశక్తి-బిట్రగుంట : మీటర్ రీడర్ సమస్యలపై ఎస్‌పిడిసిఎల్ ఆఫీస్ వద్ద మీటర్ రీడర్స్ ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు మీటర్ రీడర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల రవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా కార్యక్రమానికి ఎస్‌పిడిసిఎల్, సిజిఎంహెచ్‌ఆర్, సిజిఎం, ఫైనాన్స్ డైరెక్టర్ వచ్చి మీటర్ రీడర్స్ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారన్నారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు బాల కాశి, ప్రధాన కార్యదర్శి హజరత్ వలి, కోశాధికారి రమేష్, సిఐటియు జిల్లా కార్యదర్శి కధారం మురళి, యునైటెడ్ సిటీ కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్ జిల్లా కార్యదర్శి కుమార్ సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న వైసిపి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : తమ ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ద్వారా చెప్పిన వాగ్దానాలను తూచా తప్పకుండా అమలు చేసినట్లు ఎంఎల్‌ఎ నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఇందుకూరుపేట బిట్-1లో గడప గడప ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వికలాంగులకు ఎలక్ట్రిక్ బ్యాటరీ సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు కేవలం వాస్తవాలు గమనించకుండా ఇష్టం వచ్చినట్లు విమర్శలు చేస్తున్నారన్నారు. వారివారి మీడియాలో అసత్యాలు వెల్లడి చేయడం విచారకరమన్నారు. తమ ప్రభుత్వ పాలనలో జరిగిన అభివృద్ధిని వివరించారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి నేత గుండపాటి సురేష్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక శాఖ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ యాదవ్, వైసిపి మండల అధ్యక్షులు మావులూరు శ్రీనివాసులు రెడ్డి, సర్పంచ్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-సంగం : పొదుపు కార్యాలయంలో ఎంపిపి పద్మావతమ్మ అధ్యక్షతన ఎంపిడిఓ గోపి సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ ఆనం అరుణమ్మ విచ్చేశారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆనం అరుణమ్మకు ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మండలంలో జరిగిన అభివృద్ధిపై అధికారులు శాఖల వారీగా వివరించారు. పలువురు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తమ గ్రామ పరిధి లో ఉన్న సమస్య గురించి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆనం అరుణమ్మ దృష్టికి తీసుకెళ్లారు. పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని ప్రజాప్రతినిధులు జెడిపి చైర్‌పర్సన్ అరుణమ్మకి వినతి పత్రాలు సమర్పించారు. సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని అరుణమ్మ తెలిపారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి రావుల లక్ష్మి, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ఇన్‌ఛార్జి తహశీల్దార్ అశోక్, వైసిపి నాయకులు రఘునాథ్ రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

విట్స్‌లో ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి-కావలి : విబిఆర్ విట్స్ కళాశాల ప్రాంగణంలో "ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్స్"లో ప్రస్తుత పోకడలు: పరిశోధనా అవకాశాలు, సంకేతాల పరిస్థితి" అనే అంశంపై 26వ తేదీ నుంచి 30 వరకు జరిగిన సిబ్బంది శిక్షణ సదస్సు శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ సదస్సులో పాల్గొన్న సిబ్బందికి సర్టిఫికెట్లు అందజేశారు. మన దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి 30 మంది ఆచార్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విబిఆర్ విట్స్, జెఎన్‌టియు అనంతపూర్, ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్, సెల్ సంయుక్తంగా నిర్వహించినట్లు తెలిపారు. ముఖ్య వక్తలుగా ఐఐటి తిరుపతికి చెందిన డాక్టర్ విక్రమ్‌కుమార్ పూడి, ఎస్‌వి యూనివర్సిటీకి చెందిన డాక్టర్ యస్.నారాయణరెడ్డి, తిరుపతికి చెందిన ఎన్‌ఎఆర్‌ఎల్ సైంటిస్ట్ డాక్టర్ ఎమ్.దుర్గా రావు, బార్క్ సైంటిస్ట్ జగనాథ్ రావు, హైదరాబాద్ డిఆర్‌డిఒ సైంటిస్ట్ డాక్టర్ మహేష్, విశాఖపట్నం కు చెందిన ఎన్‌ఎస్‌టిఎల్ సైంటిస్ట్ రాంబాబు, ఎన్‌ఐటి వరంగల్‌కు చెందిన డాక్టర్ టి.కిషోర్ కుమార్ వంటి ప్రముఖ విద్యావేత్తలు, సైంటిస్ట్‌లు శిక్షణ ఇచ్చారని ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగాధిపతి డాక్టర్ ఆర్.ప్రవంతి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ ఎమ్‌హెచ్ రాజు తెలిపారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సైంటిస్ట్ దుర్గారావు మాట్లాడుతూ ఇంతమంది సైంటిస్ట్‌లతో శిక్షణ ఇప్పించడం చాలా అరుదుగా జరుగుతుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ దత్తాత్రేయశర్మ మాట్లాడుతూ జెఎన్‌టియు వారు తమ కళాశాలకు ఈ అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎన్ శ్రీనాథ్ రెడ్డి, వి.వి. సునీల్ పాల్గొన్నారు.

మహాసభ విజయవంతానికి పిలుపు

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలంలో రాజా వీధిలోని సాయిబాబా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మండాది వెంకట్రావు ఆదేశాల మేరకు, రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బోగోలు మండలంలో ఈ నెల 23వ తేదీ విజయవాడలో జరిగే భారీ మహాసభకు మండలంలోని రేషన్ డీలర్లు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బోగోలు మండల అధ్యక్షులు జె.సురేష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సీనయ్య, మండల మాజీ అధ్యక్షులు సీనియర్ నాయకులు బొమ్మ మాలకొండయ్య, మహిళలు, డీలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులకు పురస్కారాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : పట్టణంలోని శ్రీ పొట్టిశ్రీరాములు ఉన్నత పాఠశాలలోని పది పాసైన విద్యార్థులకు శుక్రవారం పురస్కారాలు అందజేశారు. విశ్రాంత లెక్చరర్ ఎంవి ప్రసాద్ రావు ధర్మపత్ని బివి రత్నమ్మ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఈ పురస్కారాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ప్రాస్ టి.సుమాంజలి 580మార్కులు సాధించారు. అలాగే పి.రూపశ్రీ రెండవ ర్యాంక్, గణితంలో నూరు శాతం మార్కులు సాధించారు. అలాగే ఎస్‌కె సుహాన రెహమాన్, ఖాజా కరీం, గణితంలో నూరు శాతం మార్కులు పొందారు. అలాగే కావలి పట్టణంలోని మున్సిపల్ ఉన్నత పాఠశాలలో గణితంలో ఎస్‌కె హిన యాస్మిన్ మొదటి ర్యాంక్, బి.ప్రసన్న శివాని రెండవ ర్యాంక్ సాధించారు. 8వ వార్డులో ఎంపిఎల్ ఉన్నత పాఠశాలలో కె.దేవిడ్ ఇమ్మానియేల్ 577మార్కులు సాధించి స్కూల్ మొదటి ర్యాంక్, కె.రామ్‌చరణ్, రెండవ ర్యాంక్ సాధించారు. పి.స్నేహ, గణితంలో నూరు శాతం, మార్కులు సాధించారు. ర్యాంకులు సాధించిన వారికి ప్రోత్సాహ బహుమతిగా మెమెంటో, బహుమతి ముఖ్య అతిథుల ద్వారా అందించారు. శ్రీ పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుబ్బారావు, విశ్రాంత వసతిగృహ సంక్షేమ అధికారి షేక్.ఖాదర్‌బాషాలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు, కె.సుబ్బా రావు, విశ్రాంత లెక్చరర్ ఎం.వి. ఎన్.ప్రసాద రావు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ జి.ఉమారత్నాజీ, వైస్ చైర్మన్ సయ్యద్ ఫనిఖాషా, ప్రియదర్శిని మహిళా మండలి అధ్యక్షులు షేక్.ఖాదర్‌బీ, ఉపాధ్యాయులు హుస్సేన్ హుస్సేన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వితరణ

ప్రజాశక్తి-కొడవలూరు : వికలాంగురాలైన మహిళకు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రై సైకిల్ వితరణగా ఇచ్చారు. ఇటీవల కాలంలో గండవరంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించిన ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని గ్రామానికి చెందిన దివ్యాంగ మహిళ షేక్ కాలేబీ తనకు ట్రై సైకిల్ సాయమందించాలని అడిగినట్లు తెలిపారు. మానవతా దృక్పథంతో స్పందించిన ఎంఎల్ఎ తన తండ్రి పేరుతో ఉన్న ఎన్ఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా ఎలక్ట్రిక్ ట్రైసైకిల్ అందిస్తానని హామీనిచ్చారు. ఈ మేరకు డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు శుక్రవారం కాలేబీకి సైకిల్ అందజేశారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, నాయకులు అడపాల మోహనకృష్ణ, మండలి మల్లికార్జున, రామిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'యువగళం'లో మాలేపాటి



ప్రజాశక్తి-కావలి : నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర నెల్లూరు జిల్లా గూడూరు నియోజకవర్గం, చిల్లకూరు మండలం, వరగలి గ్రామంలో జరుగుతున్న సందర్భంగా కావలి నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు కార్యకర్తలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాలేపాటి మాట్లాడుతూ ఇటీవల కాలంలో రెచ్చిపోయి మాట్లాడిన అనిల్‌పై ధ్వజమెత్తారు. నారా లోకేష్ గురించి మాట్లాడేంత అర్హత అనిల్‌కు లేదన్నారు. సమావేశంలో కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి, టిడిపి ముఖ్య నేతలు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామరెడ్డి, డి.కృష్ణ, బీద గిరిధర్, తదితరులున్నారు.

టిడిపి మేనిఫెస్టో పత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండలంలోని పెద్దిరెడ్డిపల్లి, పామూరుపల్లి, తోటల చెరువుపల్లి, జి. కొండారెడ్డి పల్లి గ్రామాలలో శుక్రవారం కాకర్ల ట్రస్ట్ సభ్యులు టిడిపి నాయకులు గడపగడపకు వెళ్లి టిడిపి మేనిఫెస్టో పత్రాలను అందజేశారు. రానున్న రోజుల్లో పేద ప్రజలకు ఎన్నో విధాలుగా మేలు చేకూరేలా తెలుగుదేశం ప్రభుత్వం చేస్తుందని నారా చంద్రబాబు నాయుడు పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా మేనిఫెస్టోను ఏర్పాటు చేసినట్లు, ఆ మేనిఫెస్టోలో మహిళల పేదలకు మధ్యతరగతి ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించేలా సిద్ధం చేశారన్నారు. కార్యక్రమంలో కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం యువ నాయకులు సురేష్, మండల టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కరెంటు ఛార్జీలను వెంటనే తగ్గించాలి

కావలిలో..

ప్రజాశక్తి-కావలి

వామపక్ష పార్టీల పిలుపుమేరకు పెంచిన కరెంటు, ట్రూ అప్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం వామపక్ష పార్టీల నాయకులు ఏరియా ఆసుపత్రి వద్ద నుండి శ్రీ పొట్టి శ్రీరాములు బొమ్మ వరకు, తిరిగి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ వరకు ప్రదర్శన చేసి నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఆర్‌డిఒ ఆఫీసులో డిఎఒ సుబ్రహ్మణ్యంకి వినతి పత్రం అందజేశారు. అనంతరం వామపక్ష పార్టీల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే నాలుగు సంవత్సరాల పరిపాలనలో 8సార్లు కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై భారాన్ని మోపిందన్నారు. ఇప్పటికే పెరిగిన కరెంటు ఛార్జీలు ప్రజలు కట్టలేని పరిస్థితులలో ఉన్నారని తెలిపారు. మళ్లీ ఇప్పుడు "మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందం"గా ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీల పేరుతో కరెంటు ఛార్జీలు పెంచి ప్రజలపై విపరీతమైన భారాన్ని మోపిందన్నారు. పెరిగిన కరెంటు ఛార్జీలు కట్టలేక ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం ప్రజలకు చెప్పిందొకటి చేసేది మరొకటిగా ఉందన్నారు. ట్రూ అప్ సర్దుబాటు ఛార్జీలను ఇతర యూజర్ ఛార్జీలను వెంటనే ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో తగిన సమయంలో ఈ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య, నాయకులు సిపిఎం నాయకులు జి మధుసూదన్ రావు, సిపిఐ కార్యదర్శి కె.నాగరాజు, సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు కె.భాస్కర్, స్త్రీ విముక్తి సంఘటన నాయకులు ఎల్.శ్యామల, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు జి .రవికాంత్, మహేష్, సిఐటియు నాయకులు కే.జాన్, పి రత్నం, వామపక్ష కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

పెరిగిన విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టడం, స్మార్ట్ మీటర్లను సాధారణ గృహాలకు అమర్చడాన్ని కేవలం అప్పుల కోసం కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అంగీకరించిందని జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు గంటా లక్ష్మీపతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి డేవిడ్‌రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ సౌకర్యాలు మెరుగు పరచకుండా ప్రజలకు పెనుభారంగా మారబోతున్న స్మార్ట్ మీటర్ల వ్యవస్థను అమలుపరచకుండా ఉపసంహరించుకోవాలన్నారు. దేశంలోని 11 రాష్ట్రాలకు పైగా ఈ స్మార్ట్ మీటర్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ ఆయా రాష్ట్రాలలో అమలు పరచడం లేదన్నారు. వ్యవసాయమే పెనుభారంగా మారుతున్న ఈ తరుణంలో వ్యవసాయ మోటార్లకు మీటర్లను బిగించడం రైతులను ఆత్మహత్యలకు ప్రేరేపించడం లాంటిదేనన్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తామని హామీనిచ్చి, ఇలా స్మార్ట్ మీటర్లు బిగించడం ఎంతవరకు కరెక్ట్ అని ప్రశ్నించారు. నేరుగా రైతుల అకౌంట్లో డబ్బులు వేస్తామని, ఈరోజు విద్యుత్ నియంత్రణ మండలి చైర్మన్ విజయానంద్ ప్రకటించారని, రైతుల అకౌంట్లో వేయడం మళ్లీ విద్యుత్ శాఖకు బదిలీ చేయడం దీని కోసం వేల కోట్ల రూపాయల స్మార్ట్ మీటర్లను బిగించాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. నిజంగా రైతుల అకౌంట్లో సొమ్ము వేసే పని అయితే ప్రతి రైతుకు విద్యుత్ శాఖ నుంచి ఏదైతే విద్యుత్ బిల్లు వస్తుందో ఆ అమౌంట్ ప్రభుత్వమే చెల్లించేలా అగ్రిమెంట్ చేయాలని కోరారు. అనంతరం ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి లక్కు ప్రసాద్ మాట్లాడుతూ విద్యుత్ బిల్లులను గమనిస్తే ఏడు రకాలైన సకాలు వసూలు చేస్తున్నారని తెలిపారు. వాడుకునే విద్యుత్ 15శాతం అయితే 85శాతం ఇతర సుంకాలను వసూలు చేస్తున్నారని తెలిపారు. వాడిన విద్యుత్‌కు సుమారు రూ.6వేల కోట్లను వినియోగ దారుల నుంచి వసూలు చేయడం సహజ న్యాయానికి విరుద్ధమని తెలిపారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, ఆత్మకూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, సిపిఎం నాయకులు ఎం.నాగేంద్ర, వాగాల శ్రీహరి, అవాజ్ రాష్ట్ర నాయకులు యస్థాని బాషా, సాలారుద్దీన్ మహిళా సంఘాల నాయకురాలు గుల్జార్ బేగం, ఎస్ పద్మమ్మ, వి.పద్మమ్మ, సుమతి కొండామణి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

నెల్లూరు రూరల్‌లో...

ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ సిపిఎం నెల్లూరు రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ మండలంలోని సౌత్ మోపూరు సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరి తిరుపాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ సంస్కరణల పేరుతో విపరీతమైన భారాలను మోపుతూ ప్రజలు చెల్లించే బిల్లులకు అదనంగా ట్రూ అప్ ఛార్జీలు, ఫిక్స్, సర్దుబాటు, కస్టమర్, విద్యుత్ డ్యూటీ ఛార్జీలు వేసి వసూలు చేస్తున్నారన్నారు. ప్రజలందరూ అప్రమత్తమై దీనిని వ్యతిరేకించాలని కోరారు. అనంతరం సబ్ స్టేషన్ అధికారులకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల నాయకులు ఏ అనిల్, జానా లక్ష్మీ ప్రసాద్, బాలు, ఆదిశేషయ్య, పేరత్తూరు నాగరాజు, ఎస్.కె అమీర్ బాషా, ముత్యాల ఆదెయ్య, శ్రీపతి దయాకర్, పర్చూరు ప్రభాకర్, పాదర్తి మస్తానయ్య, తుపాకుల.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

నిందితులపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

మండలంలోని మైపాడు గ్రామంలో నాగరాజు పల్లి శ్రీనివాసులు తన వ్యక్తి తన సొంత స్థలంలో ఇంటి నిర్మాణం చేపడుతుండగా పనులకు అడ్డుపడుతూ, దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం బాధితులతో కలిసి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బాధితుడు నాగరాజుపల్లి శ్రీనివాసులు మాట్లాడుతూ మైపాడు గ్రామానికి చెందిన నాగరాజుపల్లి వెంకట కృష్ణయ్య, నాగరాజుపల్లి కృష్ణ అను వ్యక్తులు తన ఇంటి నిర్మాణానికి తరచూ అడ్డుపడుతూ, తమను అనేక ఇబ్బందులకు గురిచేస్తూ, బయట వ్యక్తులను తమ స్థలంలోకి అక్రమంగా ప్రవేశింపజేసి తమ ఇంటి నిర్మాణ పనులకు అడ్డుగా నిలుస్తున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మంగళవారం గుర్తు తెలియని వ్యక్తులు తమ స్థలంలోకి ప్రవేశించి రూ.70 వేల విలువ కలిగిన సామాగ్రిని అపహరించారని ఆవేదన వ్యక్తపరిచారు. తాను తమ స్థలంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటున్న సమయంలో నాగరాజుపల్లి కృష్ణ అనే వ్యక్తి తమ కుమారుడు నాగరాజుపల్లి విష్ణువర్ధన్‌పై దాడి చేసి సిసి కెమెరాలు ధ్వంసం చేశారని పేర్కొన్నారు. తనకు తన సొంత స్థలంపై పూర్తిహక్కులు ఉన్నాయని, కోర్టు ద్వారా ఇంజక్షన్ ఉత్తర్వులు కలిగి ఉన్నారన్నారు. సమగ్ర విచారణ జరిపి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని తన స్థలంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్, సిపిఎం మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు, రైతు సంఘం నాయకులు వెన్ను వేణు తదితరులున్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటించాలి



ప్రజాశక్తి-ఉదయగిరి

మనబడి నాడు-నేడు ఫేజ్-2 పనులు త్వరగా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని ఎంఇఒ-1 షేక్.మస్తాన్‌వలీ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గడ్డంవారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పట్టణంలోని ప్రాథమిక పాఠశాల దళితవాడ పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆయన పరిశీలించారు. అనంతరం మనబడి నాడు-నేడు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హనుమంతరావు పదవీ విరమణ చేసిన సందర్భంగా ఘనంగా ఆయన్ను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హనుమంతరావు వృత్తియే దైవంగా భావించి విధులు నిర్వహించారని కొనియాడారు. ఈ సందర్భంగా హనుమంతరావును శాలువాలతో పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ శ్రావణ్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ షబ్బీర్, మండల వెల్ఫేర్ అండ్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మంత్రి పరామర్శ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరుకు చెందిన వైసిపి నాయకులు డాక్టర్ ప్రణీత్ అత్త డాక్టర్ వింజం దొరసానమ్మ గత నెలలో అనారోగ్య కారణంతో మృతి చెందడంతో ఆ కుటుంబ సభ్యులను శుక్రవారం రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు పరామర్శించారు. మంత్రి తిరుపతికి వెళుతూ మార్గం మధ్యలో పట్టణంలోని డాక్టర్ ప్రణీత్ ఇంటికి చేరుకున్నారు. డాక్టర్ ప్రణీత్‌ను, ఎస్‌పి ప్రజా వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ వెంకటేశ్వర్లు (దొరసానమ్మ భర్త) కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు అల్లారెడ్డి ఆనందరెడ్డి, డాక్టర్ ఆదిశేషయ్య, తదితరులున్నారు.

దినేష్‌రెడ్డిపై డిసిఎంఎస్ చైర్మన్ ధ్వజం

ప్రజాశక్తి-కొడవలూరు : విషయ పరిజ్ఞానం లేకుండా సెల్ఫీ ఛాలెంజ్‌లు చేయడమేమిటని డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు టిడిపి నేత దినేష్ రెడ్డిని ప్రశ్నించారు. మండలంలోని నార్తురాజుపాలెం వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దినేష్ రెడ్డి చేస్తున్న అర్థరహిత సెల్ఫీ ఛాలెంజ్‌లపై మండిపడ్డారు. సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ గంధం వెంకటశేషయ్య, నాయకులు అడపాల మోహనకృష్ణ, నల్లావుల శ్రీనివాసులు, కొట్టే మల్లికార్జున, చక్కా మనోహర్, దేవనబోయిన శివకుమార్, మారంరెడ్డి రంగారెడ్డి, నాగిరెడ్డి సునీల్ కుమార్, వేముల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

మాట్లాడుతున్న వైసిపి నాయకులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జులై 1వ తేదీ నుంచి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, ప్రజల సమస్యలను నెల రోజుల పాటు సమస్యలను పరిష్కరించుకునేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని వైసిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం ఎంఎల్‌ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి ఆత్మకూరు క్యాంపు కార్యాలయంలో పట్టణ వైసిపి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో పాటు జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని, ఈ కార్యక్రమం ద్వారా అనేక మంది ప్రజలు ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు వివరించారు. విద్య, వైద్యం, వ్యవసాయాలపై అధిక ప్రాధాన్యత ఇస్తూ వాటిలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి అందరిని ఆయా రంగాల్లో ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రోత్సహిస్తు న్నారని తెలిపారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర ఈవెనింగ్ వాక్ చేస్తూ ఎవరో ఇచ్చిన స్క్రిప్ట్ చదువుకుంటూ వెళ్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్ రెడ్డి, జెసిఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ డాక్టర్ కెవి శ్రావణ్ కుమార్, సొసైటీ బ్యాంకు చైర్మన్ నాగులపాటి ప్రతాప్ రెడ్డి, నాయకులు కొండా వెంకటేశ్వర్లు, ఆంద్రా సుబ్బారెడ్డి, నోటి వినయ్ కుమార్ రెడ్డి, బాల అంకయ్య తదితరులు ఉన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జగనన్న సురక్ష పథకం క్యాంపును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎఎస్‌పేట తహశీల్దార్ ఎ వి రమణయ్య తెలిపారు. మండలంలోని బిట్-1 సచివాలయం పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని జులై 1వ తేదీ శనివారం ఉదయం నుండి జరగనున్న జగనన్న సురక్ష క్యాంపు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం ప్రకటించిన అన్ని సర్టిఫికెట్లను సేవలను అప్పటికప్పుడే అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తామన్నారు. ఇప్పటికే గ్రామ వలంటీర్లు ప్రతి ఇంటింటికీ వెళ్లి జగనన్న సురక్ష పథకంపై ప్రజలకు అవగాహన కల్పించి ఉన్నారని అర్హత కలిగిన వారిని గుర్తించి ఉన్నట్లు తెలిపారు. శనివారం ఉదయం జరిగే జగనన్న సురక్ష క్యాంపులో అర్హులైన వారికి ఉచితంగా సర్టిఫికెట్లను అందజేస్తామని తెలిపారు.

ప్రజాశక్తి-కావలి : ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందని వారు "జగనన్న సురక్ష" కార్యక్రమంలో తెలియజేయాలని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. జగనన్న సురక్ష కార్యక్రమం నెలరోజులు జరుగుతోందని ఈ కార్యక్రమంలో ప్రజలు సర్టిఫికెట్లు, పథకాలు నమోదు చేయించుకుని పొందాలన్నారు. ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగనన్న రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు జంపాని రాఘవులు, పొనుగోటి అనురాధ, కోమరి రాజు, కనుమర్లపూడి వెంకట నారాయణ, గంధం ప్రసన్నంజనేయులు, కుందుర్తి శ్రీనివాసులు, కామయ్య, కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, నాగనగారి శ్రీనివాసులు, గుడ్లూరు మాల్యాద్రి, ఏగూరి చిన్న పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయంలో ఆర్‌డిఒ పరిశీలన

మాట్లాడుతున్న ఆర్‌డిఒ కరుణకుమారి

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని అల్లం పాడు గ్రామ సచివాలయంలో ఆత్మకూరు ఆర్‌డిఒ కరుణకుమారి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శనివారం నుండి జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మొదటి విడతలో అల్లంపాడు, చుంచులూరు గ్రామ సచివాలయాల్లో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గత వారం రోజుల నుండి జరిపిన సర్వేలో అవసరమైన ధ్రువీకరణ పత్రాలను, మరికొన్ని సర్వీసులను సిద్ధం చేశామని వాటిని ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. రెండు సచివాలయాలలోని గ్రామస్తులకు తెలియజేశామన్నారు. ఎవరైనా సర్వే చేసే సమయంలో లేనిపక్షంలో వారు వచ్చి నమోదు చేసుకోవాలని కోరారు. సంక్షేమ పథకాలకు అర్హత ఉండి ధ్రువీకరణ పత్రాలు లేక రాని వారు ఉంటే నమోదు చేసుకొని పరిశీలిస్తామన్నారు. తహశీల్దార్ ఆనందరావు, ఆర్ఐ సురేంద్ర సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మహిళలను ప్రోత్సహించడమే లక్ష్యం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : మహిళలను పారిశ్రామిక వేత్తలుగా ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రభుత్వం లబ్ధిదారులకు రుణాలు అందజేస్తుందని వెలుగు ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండల సమైక్య కార్యాలయం లో ఉమెన్ లీడ్ ఎంటర్‌ప్రైజెస్ క్రెడిట్ క్యాంప్ రుణమేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎపిఎం వెంకమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా కోఆర్డినేటర్ వెంకటేశ్వర్లు, ఎస్‌బిఐ, కెనరా బ్యాంకు మేనేజర్లు డిసిపల్లి పినాకిని గ్రామీణ బ్యాంక్ మేనేజర్‌లో పాల్గొన్నారు. తక్కువ రేటు వడ్డీతో లోన్లు మంజూరు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో సిసిలు, విఓఎలు 45మంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

పొదుపు మహిళలకు మెరుగైన పథకాలు



ప్రజాశక్తి-సీతారామపురం

పొదుపు సంఘాల్లో గ్రూపుల్లోని మహిళలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలతో పాటు మరికొన్ని మెరుగైన పథకాలు అందుతాయని డిఆర్‌డిఎ ఎపిఎం బిడబ్ల్యు సుధాకర్ రావు పేర్కొన్నారు. సామాజిక సమీకరణ కార్యక్రమం చివరి రోజులో భాగంగా శుక్రవారం పొదుపు సంఘాల మహిళలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు గ్రూపులు సంఘాలలో లేని వారిని చేర్పించి ప్రతి ప్రభుత్వ ఫలాలు అందరికీ అందేలా చేయడమే సామాజిక సమీకరణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు. డ్వాక్రా ద్వారా వచ్చే స్త్రీనిధి, బ్యాంకు లింకేజీ, జగనన్న తోడు, సీడ్ క్యాపిటల్ వంటి పథకాల గురించి మహిళలకు అవగా హన కల్పించి పొదుపు గ్రూపులలో చేర్పించి వాటి ప్రభు త్వ డ్వాక్రా పథకాలే కాకుండా ప్రభుత్వం నుండి అందు కున్న ప్రతి పథకాన్ని అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సిసి హబీబ్, విఓఎలు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి

యువత మత్తుకు వ్యసనాలు దూరంగా ఉండాలని డాక్టర్ శ్యామ్ ప్రసాద్ పిలుపునిచ్చారు. శుక్రవారం వెంకరెడ్డి జూనియర్ కళాశాలలో మాదక ద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ కాలేజీ విద్యార్థులు పొగాకు బీడీ, సిగరెట్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని వాటి వల్ల కలిగే నష్టాలను వివరించారు. అలాగే ఫడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ పివి రమణయ్య మాట్లాడుతూ మత్తు పదార్థాల వినియోగం వల్ల నేటి యువత చెడిపోతున్నారని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జి ఆంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'యువగళం' జయప్రదానికి పిలుపు

మాట్లాడుతున్న మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు

ప్రజాశక్తి-ఉదయగిరి

ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి ఆధ్వర్యంలో 10, 11వ తేదీలలో జరిగే యువగళం పాదయాత్రను విజయవంతం చేయాలని మాజీ ఎంఎల్‌ఎ బొల్లినేని వెంకటరామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో భవిష్యత్తుకు గ్యారెంటీ బస్సు యాత్రను ట్యాంక్ బండ్ నుండి శ్రీకృష్ణదేవరాయ ఆలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిములు, ఎస్‌సిలు మేకపాటి కుటుంబాన్ని ఇప్పటివరకు బ్రహ్మాండంగా ఆదరించారని, రానున్న ఎన్నికల్లో ఆ కుటుంబం నుంచి ఎవరు పోటీ చేసినా ప్రజలు ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. టిడిపి ముస్లిములకు ఎప్పుడు అండగా ఉందని అప్పట్లో గుజరాత్‌లో జరిగిన మారణకాండను వ్యతిరేకించిన ఏకైక నాయకుడు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగస్తులకు ఒకటో తేదీ జీతాలు చెల్లించిన ఘనత తెదేపాకు చెందుతుందని ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నియోజకవర్గంలో అనేక అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అందించామని కావలి, ఉదయగిరి, బద్వేలు, సీతారామపురం హైవే రోడ్లను తాము మంజూరు చేసి వింజమూరు, ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలలను అభివృద్ధి చేశామన్నారు. నీరు చెట్టు పథకం ద్వారా నియోజకవర్గంలోని 670 చెరువులు మరమ్మతులు చేయించామని, 4687 గృహాలను నిర్మించామని, వైసిపి ప్రభుత్వం నేటికీ నియోజకవర్గంలో ఒక్క ఇంటిని కూడా నిర్మించలేదన్నారు. కోట్లాది రూపాయలతో 1000 చెక్ డ్యాములు నిర్మించామని, వీటివల్ల భూగర్భ జలాలు పెరిగాయని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు నుంచి నియోజకవర్గంలో 5 విద్యుత్ సబ్ స్టేషన్లు ఉంటే ఎంఎల్‌ఎగా మరో 7 సబ్ స్టేషన్లు అదనంగా నిర్మించి కరెంట్ కష్టాలు తీర్చిన ఘనత టిడిపి ప్రభుత్వం దేనని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఒకే ఒక్కఛాన్స్ అని ప్రజలను పాతాళానికి తొక్కేశాడని ఇలాంటి వ్యక్తిని ఎంత తొందరగా ఇంటికి పంపిస్తే రాష్ట్ర భవిష్యత్తు బాగుంటుందని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగి రెవెన్యూ లోటున్నప్పటికీ చంద్రబాబు నాయుడు ప్రజా రంజక పాలన చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.12.5 కోట్లు నియోజకవర్గానికి తెచ్చానని ఆయన తెలిపారు. టిడిపి మాజీ ఎఎంసి చైర్మన్ మన ఫౌండేషన్ అధినేత మన్నేటి వెంకటరెడ్డి అన్న క్యాంటీన్ ఏర్పాటు చేసి మెట్ట ప్రాంత వాసుల ఆకలి తీరుస్తున్నందుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి కార్యకర్తలు టిడిపి తీర్థాన్ని పుచ్చుకున్నారు. బొల్లినేని వీరిని సాదరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పి అన్ని విధాల ఆదుకుంటుందని భరోసానిచ్చారు. మాజీ జెడ్‌పి చైర్మన్ పి.చెంచల బాబు యాదవ్, మండల కన్వీనర్ బయన్న మాజీ మండల కన్వీనర్ బొజ్జ నరసింహులు, వెంకటస్వామి, మాజీ ఎఎంసి చైర్మన్ మన్నేటి వెంకటరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ రియాజ్, ఓబుల్ రెడ్డి, సంధాని, రాజా తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గూడూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S.No : 99 OF 2019
Andhra Pragathi Grameena Bank,
Podalakuru Branch,
Rep.by its Branch Manager). - వాది
Vs
1. **Chejarla Dasaradha Ramireddy**
& another - ప్రతివాదులు
To,
Chejarla Dasaradha Ramireddy
S/o **Govinda Reddy,** Podalakuru Village, Podalakuru Mandal, S.P.S.R. Nellore Dist.
దావానోటీసు
పై నెంబరు దావాలో పరిహారం లోను రికవరీ నిమిత్తం వాది మీమీద దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే07-07-2023దికి** వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వతహాగా గానీ, సంపూర్ణముగా సంజాయిషీ పొందిన అన్నీ ప్రశ్నలకు ఉత్తరములు చెప్పగూడిన ప్లీడరు ద్వారా గానీ పై కోర్టులో హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవచ్చును. లేనియెడల పై విషయము మీ పరోక్షములో తీర్మానించబడును.
ఇట్లు
కె. నరేష్
వాదితరపు న్యాయవాది, పొదలకూరు

జనరల్ నోటీసు
మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.OP No. 15/2023
(The mater under guardian and wards Act for minor ward 1.Kolluri Yaswanth, S/o. Late Kolluri Gopi, aged 15 years 2. Kolluri Yashaswini aged 14 years)
కొల్లూరి సౌజన్య ...Petitioner
వర్సెస్
కొల్లూరి పుష్పావతి మరియు ఇంకొకరు ...Respondents
1. కొల్లూరి యశ్వంత్, తండ్రి లేటు కొల్లూరి గోపి, వయస్సు 15 సంవత్సరాలు,
2 కొల్లూరి యశస్విని తండ్రి లేటు కొల్లూరి గోపి వయస్సు 14 సంవత్సరాలు, డోర్. నెం. 4-33, కోయవారి పాలెం గ్రామం, కొండపి మండలం, ప్రకాశం జిల్లా, అను మైనర్లు తరుపున అతని తల్లి కొల్లూరి సౌజన్య ని గార్డియన్ గా నియమించమని షెడ్యూలు దాఖలా ఆస్థిలో పై తెలిపిన మైనర్లు తరుపున అమ్ముటకు పర్మిషన్ ఇప్పించమని కోరుతూ GW.O.P.15/2023 దాఖలు చేయగా కోర్టు వారు ప్రజాశక్తి పత్రిక ద్వారా జనరల్ నోటీస్ జారీ చేయమని ఉత్తర్వులు ఇచ్చియున్నారు. కావున యావన్మందికీ తెలియజేయడమైనది ఏమనగా ఆక్షేపణలు ఉన్నవారు తేది: 24.07.2023న ఉదయం 10:30 గం.లకు పై తెలిపిన కోర్టువారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలియ పరచవలసినది.
షెడ్యూలు
ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా - కందుకూరు సబ్ రిజిస్ట్రేషన్ - కందుకూరు మున్సిపాలిటి -22వ వార్డు, కందుకూకూరు - సర్వే. నెం. 274/2ఎఫ్ విస్తీర్ణము య. 1.21 సెంట్లు ఖాళీ స్థలమునకు హద్దులు :
తూర్పు : కూనం రామకృష్ణారెడ్డి ఈ దిశ 26అ.లు 10 అంగుళాలు
దక్షిణం: ముద్దాబత్తిన శంకరమ్మ ఈ దిశ 72 ఆ.లు
పడమర : 17 అడుగుల మున్సిపాలిటీ రోడ్డు ఈ దిశ 26 ఆ.లు 10 అంగుళాలు
ఉత్తరం: మాగంటి భైరాగి శాస్త్రి స్థలముఈ దిశ 76 అ.లు 10 అంగుళాలు
//కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం//
ఒంగోలు,
తేది : 27-06-2023
ఇట్లు
పంగులూరి గోవిందయ్య,
పిటిషనరు తరపున న్యాయవాది,
ఒంగోలు

గ్రామీణులకు అందుబాటులో ఆర్థోపెడిక్ సేవలు

ప్రజాశక్తి - వింజమూరు

వింజమూరు పట్టణంలోని హాస్పటల్ రోడ్డులో ఉన్న షఫీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతవాసులకు ఆర్థోపెడిక్ వైద్యసేవలు అందిస్తున్నారు. డాక్టర్ షఫీ ఆధ్వర్యంలో ప్రారంభమైన ఈ హాస్పిటల్ ప్రస్తుతం మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా రూపుదిద్దుకుంది. తండ్రి బాటలోనే కుమారుడు డాక్టర్ షర్ఫుద్దీన్‌ముల్లా ఆర్థోపెడిక్ సర్జన్‌గా సేవలందిస్తున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లకుండా స్థానిక గ్రామీణ ప్రాంత వాసులకు అత్యాధునిక పద్ధతుల్లో ఆర్థోపెడిక్ సేవలు తమ హాస్పిటల్లోనే అందిస్తున్నామని తెలియజేశారు. తమ హాస్పటల్‌లో నడుము నొప్పి, మోకాళ్ల నొప్పి, మెడ నొప్పి, భుజం నొప్పి, స్పోర్ట్స్ ఇంజూరీస్, కీళ్లవాతం, విష జ్వరాల తర్వాత వచ్చు కీళ్ల నొప్పులకు, అన్ని రకాల నొప్పులకు, తుంటి నొప్పికి, తుంటి మార్పిడి ఆపరేషన్లు, మోకాళ్ల మార్పిడి ఆపరేషన్, నడుము నొప్పికి, డిస్క్ ఆపరేషన్, భుజాలలో తెగిన నరాలకు కీ హోల్ సర్జరీ అనగా ఆర్థోస్కోపీ ద్వారా నయం చేయబడునని తెలియజేశారు. పోలియో సంబంధిత సమస్యలను చూడబడును అంతే కాకుండా సి-ఆర్మ్ ఉపయోగించి ఆధునిక పద్ధతుల్లో ఆపరేషన్లు చేస్తామన్నారు. అంతేకాకుండా అత్యాధునిక ల్యాబొరేటరీ, ఆధునిక ఆపరేషన్ థియేటర్ డిజిటల్ ఎక్సరే వంటి సదుపాయాలు కూడా తమ హాస్పిటల్‌లో ఉన్నాయని తెలియజేశారు.

డాక్టర్ షర్ఫుద్దీన్ ముల్లా, ఆర్థోపెడిక్ సర్జన్

అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అంగన్వాడీ కార్యకర్తలకు వేతనాలను పెంచాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని ముంగలదొరువు గ్రామంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్, జిల్లా ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు మారుబోయిన రాజాలు అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 10,11 తేదీల్లో నెల్లూరు కలెక్టరేట్ వద్ద జరిగే 36 గంటల నిరసన కార్యక్రమంలో అంగన్వాడీ హెల్పర్లు టీచర్లు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐసిడిఎస్ బడ్జెట్ పెంచాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో అంగన్వాడీలకు తెలంగాణ కన్నా అదనంగా వేతనం ఇస్తానని ఇచ్చిన హామీ 4 సం "6నెలలు పూర్తవుతున్న నేటికీ అమలుకు నోచుకోలేదని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు లో భాగంగా అంగన్వాడీలకు గ్రాట్యూటీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హెల్పర్ల ఉద్యోగోన్నతుల వయసు 50 సంవత్సరాలకు పెంచాలన్నారు. రాజకీయ జోక్యం అరికట్టాలని పేర్కొన్నారు. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారం ఇవ్వాలని, సర్వీసులో ఉండి చనిపోయిన అంగన్వాడీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి బీమా అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలా సమస్యల సాధన కోసం కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే 36 గంటల నిరసన కార్యక్రమంలో మండలంలోని అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఆ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఎస్.కె మస్తానమ్మ, అనిత, సభ్యులు భాగ్యలక్ష్మి, జె. కవిత, సునీత, జెతురత్తమ్మ, పుష్ప, నాశిన పరుశురామయ్య, ట్రెజరర్ శివ, వేణు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ వర్కర్లు

అర్హుల సంక్షేమమే 'సురక్ష' లక్ష్యం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంతో సిఎం జగన్మోహన్ రెడ్డి సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని జగనన్న సచివాలయ కమిటీ ఇన్‌ఛార్జ్ తలమంచి సురేంద్ర బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని మాచర్లవారిపాలెం, వరకవిపూడి, ఈదూరు, కోడూరు బిట్ 1, 2 సచివాలయాల్లో జగనన్న సురక్ష పథకం కార్యక్రమంపై వైసీపీ నాయకులు, సచివాలయాల కన్వీనర్లు, వాలంటీర్స్, గృహసారధులకు అవగాహన సదస్సులు జరిగాయి. ఈ సందర్భంగా సురేంద్రబాబు, ఎంఎల్ఒ రాఖేష్ మాట్లాడుతూ ఎవరికైతే అర్హత ఉండి కూడా పథకాలు రావడంలేదో వారిని గుర్తించాలని సూచించారు. అంతేకాకుండా సంక్షేమ పథకాలు పొందేందుకు అవసరమైన పత్రాలు, 7 రోజుల ముందుగా సేకరించాలని తెలిపారు. అనంతరం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేయాలని చెప్పారు. జగనన్న సురక్ష పథకాన్ని ఏ విధంగా చేయాలో వారికి శిక్షణిచ్చారు. కార్యక్రమాల్లో సర్పంచ్ ఇసనాక రమేష్ రెడ్డి, వైసీపీ నాయకులు, సచివాలయం కన్వీనర్లు, వలంటీర్లు, గృహ సారధులు పాల్గొన్నారు.





ప్రతిష్టాత్మకంగా 'సురక్ష'

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించే లక్ష్యంతో ప్రభుత్వం సురక్ష పథకాన్ని ప్రతి ష్టత్మాకంగా భావిస్తోందని ట్రైని సహాయ కలెక్టర్ విద్యాధరి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె నెల్లూరు ఆర్‌డిఓ మలోలతో కలసి తహాశీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఓ మాట్లాడుతూ నేటి నుంచి గ్రామ, వార్డు సచివాలయాల వద్ద జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత ఉన్నా, ప్రభుత్వ పథకాలకు దూరంగా ఉన్న వారిని గుర్తించి సంక్షేమ పథ కాలను అందించేందుకు జగనన్న సురక్ష పేరుతో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ క్యాంపుల్లో ఎలాంటి ఫీజులు వసూలు చేయకుండానే అర్హులకు సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు తెలిపారు. 'జగనన్నకు చెబుదాం'కు అనుబంధంగా సమస్యల పరిష్కారానికి నాలుగు వారాల పాటు ఈ క్యాంపులు నిర్వహిం చనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమంలో ఆర్ఐ సునీల్ రెడ్డి, వీఆర్ఓ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్‌డిఓ మలోలాతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ విద్యాధరి